www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (TELANGANA)

## SUMMATIVE ASSESSMENT – I

## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER

## PAPER - I (TELUGU VERSION)

| సమయం: 2 గం.45 ని. | పార్టు A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచన: ప్రశ్నపత్రం (A & B) చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

| సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 35 |
|---|---|---|

### సెక్షన్ – I

సూచన: కింది అన్ని ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 7 × 1 = 7

**1.** 'భారతదేశ ద్వీపకల్పం' అనే పదాన్ని తరచుగా ఎందుకు ఉపయోగిస్తారు?

**2.** మన జీవితంలో ఆదాయం కంటే ముఖ్యమైన ఇతర అంశాలను రాయండి.

**3.** ప్రజలు తమ జీవనోపాధి కోసం రకరకాల పనులను చేస్తుంటారు. ప్రధానంగా ఈ పనులను ఎన్ని రంగాలుగా విభజించారు? వాటిని రాయండి.

★ కింది పటాన్ని పరిశీలించి 4, 5 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**భారత ద్వీపకల్ప నదులు**




**4.** సెప్టెంబరు 2017లో 'పుష్కరాలు' ఏ నదీ తీరాన జరుపుకుంటున్నారు? అది ఎక్కడ జన్మించింది?

**5.** బంగాళాఖాతంలో కలిసే రెండు నదులను, అరేబియా సముద్రంలో కలిసే రెండు నదులను రాయండి.

www.eenadupratibha.net

www.eenadupratibha.net

★ కింది పట్టికను చదివి 6, 7 ప్రశ్నలకు జవాబులు రాయండి.

| విశాఖపట్నం జనాభా | | |
|---|---|---|
| సంవత్సరం | జనాభా | మార్పు శాతంలో |
| 1901 | 40,892 | – |
| 1911 | 43,414 | +6.2% |
| 1921 | 44,711 | +3.0% |
| 1931 | 57,303 | +28.2% |
| 1941 | 70,243 | +22.6% |
| 1951 | 1,08,042 | +53.8% |
| 1961 | 2,11,190 | +95.5% |
| 1971 | 3,63,467 | +72.1% |
| 1981 | 6,03,630 | +66.1% |
| 1991 | 7,52,031 | +24.6% |
| 2001 | 13,45,938 | +78.97% |
| 2011 | 20,35,690 | +51.2% |

6. పై పట్టిక మనకు ఏం తెలియజేస్తుంది?

7. ఏ దశాబ్దం నుంచి ఏ దశాబ్దానికి జనాభా పెరుగుదల అత్యధికంగా ఉంది?

## సెక్షన్ – II

సూచన: కింది అన్ని ప్రశ్నలకు 4 లేదా 5 వాక్యాల్లో సమాధానాలు రాయండి. **6 × 2 = 12**

8. భారత జనాభా గణన 'శ్రామిక జనాభా'ను ఎన్ని భాగాలుగా వర్గీకరించింది? వివరించండి.

9. నీటి కాలుష్యం వల్ల ఏటా ప్రపంచ వ్యాప్తంగా 50 లక్షల మంది చనిపోతున్నారని అంచనాలు తెలియజేస్తున్నాయి. మానవుడికి ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్న నీరు ఎలా కలుషితం అవుతుంది?

10. కొందరు తల్లిదండ్రులు అబ్బాయిని కార్పొరేట్ స్కూల్‌లో చదివిస్తే, అమ్మాయిని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. ఇద్దరూ తమ పిల్లలే అయినప్పటికీ వారు ఇలా ఎందుకు చేస్తున్నారు?

11. జనాభా పెరుగుదల, జనాభా మార్పు మధ్య తేడాలను పేర్కొనండి.

12. కింది గ్రాఫ్‌ను గమనించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.




ప్రశ్నలు:

i) ఏ సంవత్సరం నుంచి జనాభా నిరంతరంగా పెరుగుతోంది?

ii) భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనాభా వేగంగా పెరగడానికి కారణాలు ఏమై ఉండవచ్చు?

www.eenadupratibha.net

**13.** కింది 'పై' చార్టును చూసి, విశ్లేషిస్తూ రాయండి.




**మూడు రంగాల్లో స్థూల దేశీయోత్పత్తి (GDP) వాటా**

## సెక్షన్ – III

సూచనలు: **i)** కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ii)** ఈ ప్రశ్నలకు అంతర్గత అవకాశం (Internal Choice) ఉంటుంది. **4 × 4 = 16**

**14.** భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి తోడ్పడినంతగా, పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు. దీనికి కారణాలు తెలపండి.

**(లేదా)**

కేరళలోని పెరుమట్టి గ్రామానికి సంబంధించిన భూగర్భ జలాలపై కోర్టులో రెండు పరస్పర విరుద్ధ తీర్పులు వెలువడ్డాయి. ఇలా ఎందుకు జరిగింది?

**15.** గత 50 ఏళ్లలో అభివృద్ధి చెందిన దేశాల్లో పారిశ్రామిక రంగం నుంచి సేవల రంగానికి ప్రాధాన్యం మారుతోంది. మొత్తం ఉత్పత్తిలో సేవారంగం ప్రముఖ స్థానంలో ఉంది. దీనిపై మీ అభిప్రాయాలు రాయండి.

**(లేదా)**

కుటుంబంలో కేవలం మగవారే వలసకు వెళ్లినప్పుడు కుటుంబ బాధ్యతలు, వృద్ధులు, పిల్లల సంరక్షణ భారమంతా ఆడవారి మీద పడుతుంది. వ్యాఖ్యానించండి.

**16.** అధిక ఉష్ణోగ్రతలు తగ్గించడానికి ప్రజల్లో చైతన్యం కలిగే విధంగా నినాదాలు రాయండి.

**(లేదా)**

హిమాచల్ ప్రదేశ్‌లో విద్యాభివృద్ధి కోసం చేసిన అన్ని వర్గాల ప్రజల కృషిని ప్రశంసించండి.

**17.** కిందివాటిని భారతదేశ పటంలో గుర్తించండి.

**a)** 1) తెలంగాణ రాష్ట్రం 2) లేహ్

3) సింధునది 4) హివారేబజార్

**(లేదా)**

**b)** 1) తూర్పు కనుమలు

2) కుడంకుళం

3) హిమాచల్ ప్రదేశ్ రాజధాని

4) కోల్‌కతా



www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మొత్తం మార్కులు: 5

సూచన: సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో A, B, C, D లలో ఒకదాన్ని రాయండి.

$10 \times \frac{1}{2} = 5$

**1.** కిందివాటిలో సరికానిది. ( )

A) నర్మదా నదికి దక్షిణాన ఉన్న త్రిభుజాకార ప్రాంతం మాళ్వా పీఠభూమి.

B) నీలగిరి, పశ్చిమ కనుమలు కలిసే ప్రదేశం గుడలూరు.

C) థార్ ఎడారిలో ఉన్న ఒకే ఒక్కనది లూని.

D) నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణులకు మధ్య ఉండే లోయలు డూన్.

**2.** శివాలిక్ శ్రేణిని వివిధ ప్రాంతాల్లో పిలిచే పేర్లు ( )

A) జమ్ము కొండలు, మిష్మి కొండలు, సాంగ్‌పో

B) మిష్మికొండలు, ది బంగ్, లోహిత్

C) జమ్ము కొండలు, మిష్మి కొండలు, కచార్

D) సాంగ్‌పో, సియాంగ్, ది హాంగ్

**3.** భారత కాలమానానికి, గ్రీనిచ్ కాలమానానికి తేడా ఎన్ని గంటలు? ( )

A) 5 B) 4 C) $4\frac{1}{2}$ D) $5\frac{1}{2}$

**4.** 'కుడంకుళం' తీర ప్రాంత ప్రజల కోరిక ఏమిటి? ( )

A) అణువిద్యుత్ కేంద్ర స్థాపన.

B) అణువిద్యుత్ కేంద్ర స్థాపనకు వ్యతిరేకం.

C) ప్రాంతీయులకు మాత్రమే ఉద్యోగాలు ఇవ్వాలనే డిమాండు.

D) ఏదీకాదు

**5.** అందరూ కోరుకునే రంగం ( )

A) వ్యవసాయ రంగం B) పరిశ్రమల రంగం

C) వ్యవస్థీకృత రంగం D) అవ్యవస్థీకృత రంగం

**6.** కిందివాటిలో సరైంది. ( )

A) అవ్యవస్థీకృత రంగంలో పని చేసేవారి శాతం 92.

B) కుటుంబ సభ్యులకు ఉండే ఇల్లు, వస్తువులను బట్టి ధనిక, పేద అని అంచనా వేయలేం.

C) ఇడ్లీ, దోశ మాధ్యమిక వస్తువులు.

D) 2011 జనాభా లెక్కల ప్రకారం 121 కోట్ల జనాభాలో 60 కోట్ల మంది పని చేస్తున్నారు.

**7.** ఈశాన్య రుతుపవనాల వల్ల వర్షం కురవని తీర ప్రాంతం ఏది? ( )

A) ఉత్కల్ B) కోరమాండల్ C) సర్కార్ D) అన్నీ

**8.** కిందివాటిలో గంగానది ప్రవహించే రాష్ట్రాలు ఏవి? ( )

A) ఉత్తరాఖండ్, ఉత్తర్ ప్రదేశ్ B) బిహార్, పశ్చిమ్ బంగ

C) ఉత్తరాఖండ్, ఉత్తర్ ప్రదేశ్, బిహార్ D) అన్నీ

**9.** ఏ ప్రక్రియ ప్రభావం వల్ల జనాభా అంశాలు మారుతూ ఉంటాయి? ( )

A) జననాలు B) మరణాలు C) వలసలు D) అన్నీ

**10.** పట్టణీకరణ వల్ల ఏ సమస్యలు తలెత్తుతాయి? ( )

A) తగిన గృహవసతి ఉండదు, పర్యావరణంపై ఒత్తిడి పెరుగుతుంది.

B) ప్రజల అవకాశాలు తగ్గుతాయి.

C) ఆర్థిక కార్యకలాపాలు పెరగవు.

D) అన్నీ

www.eenadupratibha.net
www.eenadupratibha.net

# జవాబులు

## పార్టు – A

## సెక్షన్ – I

**1. 'భారతదేశ ద్వీపకల్పం' అనే పదాన్ని తరచుగా ఎందుకు ఉపయోగిస్తారు?**

జ: ✦ మూడువైపులా నీరు ఉండి, ఒక వైపు భూభాగం ఉన్న ప్రాంతాన్ని ద్వీపకల్పం అంటారు.

✦ భారతదేశానికి ఇలా మూడువైపులా నీరు ఉన్న కారణంగా ద్వీపకల్పం అనే పదాన్ని తరచూ (దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి) ఉపయోగిస్తారు.

**2. మన జీవితంలో ఆదాయం కంటే ముఖ్యమైన ఇతర అంశాలను రాయండి.**

జ: భద్రత, ఇతరులతో సమాన గౌరవాన్ని పొందడం, సమానంగా చూడటం, స్వేచ్ఛ లాంటివి ఆదాయం కంటే ముఖ్యమైన ఇతర అంశాలు.

**3. ప్రజలు తమ జీవనోపాధి కోసం రకరకాల పనులను చేస్తుంటారు. ప్రధానంగా ఈ పనులను ఎన్ని రంగాలుగా విభజించారు? వాటిని రాయండి.**

జ: పనులను ప్రధానంగా మూడు రంగాలుగా విభజించారు

అవి: 1) వ్యవసాయ రంగం

2) పరిశ్రమల రంగం

3) సేవా రంగం

★ **కింది పటాన్ని పరిశీలించి 4, 5 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**భారత ద్వీపకల్ప నదులు**




**4. సెప్టెంబరు 2017లో 'పుష్కరాలు' ఏ నదీ తీరాన జరుపుకుంటున్నారు? అది ఎక్కడ జన్మించింది?**

జ: ✦ సెప్టెంబరు 2017లో పుష్కరాలు కావేరీ నదీ తీరాన జరుపుకుంటున్నారు.

✦ ఈ నది పశ్చిమ కనుమల్లోని తలకావేరీ వద్ద జన్మించింది.

**5.** బంగాళాఖాతంలో కలిసే రెండు నదులను, అరేబియా సముద్రంలో కలిసే రెండు నదులను రాయండి.

జ: ✦ బంగాళాఖాతంలో కలిసే నదులు గోదావరి, కృష్ణ.

✦ అరేబియా సముద్రంలో కలిసే నదులు నర్మద, తపతి.

★ కింది పట్టికను చదివి **6, 7** ప్రశ్నలకు జవాబులు రాయండి.

| విశాఖపట్నం జనాభా | | |
|---|---|---|
| సంవత్సరం | జనాభా | మార్పు శాతంలో |
| 1901 | 40,892 | – |
| 1911 | 43,414 | +6.2% |
| 1921 | 44,711 | +3.0% |
| 1931 | 57,303 | +28.2% |
| 1941 | 70,243 | +22.6% |
| 1951 | 1,08,042 | +53.8% |
| 1961 | 2,11,190 | +95.5% |
| 1971 | 3,63,467 | +72.1% |
| 1981 | 6,03,630 | +66.1% |
| 1991 | 7,52,031 | +24.6% |
| 2001 | 13,45,938 | +78.97% |
| 2011 | 20,35,690 | +51.2% |

**6.** **పై పట్టిక మనకు ఏం తెలియజేస్తుంది?**

జ: విశాఖపట్నంలో ప్రతి దశాబ్దానికి జనాభాలో జరుగుతున్న మార్పును తెలియజేస్తుంది.

**7.** **ఏ దశాబ్దం నుంచి ఏ దశాబ్దానికి జనాభా పెరుగుదల అత్యధికంగా ఉంది?**

జ: 1991 నుంచి 2001 వరకు ఉన్న దశాబ్దంలో జనాభా పెరుగుదల అత్యధికంగా ఉంది.

## సెక్షన్ – II

**8.** **భారత జనాభా గణన 'శ్రామిక జనాభా'ను ఎన్ని భాగాలుగా వర్గీకరించింది? వివరించండి.**

జ: 15 నుంచి 59 సంవత్సరాల వయసు ఉండే సమూహాన్ని 'శ్రామిక జనాభా' అంటారు.

**భారత జనాభా గణన వీరిని నాలుగు భాగాలుగా వర్గీకరించింది**

**అవి:** 1) సొంత భూమిని లేదా కౌలుకు తీసుకున్న భూమిని సాగు చేస్తున్న రైతులు.

2) ఇతరుల వ్యవసాయ భూముల్లో కూలీకి పనిచేసే వ్యవసాయ కూలీలు.

3) చిన్న చిన్న పరిశ్రమల్లో పనిచేసేవారు.

4) ఫ్యాక్టరీలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, రోజు కూలీలు, ఇతర వృత్తులవారు.

**9.** **నీటి కాలుష్యం వల్ల ఏటా ప్రపంచ వ్యాప్తంగా 50 లక్షల మంది చనిపోతున్నారని అంచనాలు తెలియజేస్తున్నాయి. మానవుడికి ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్న నీరు ఎలా కలుషితం అవుతుంది?**

జ: **నీరు కింది విధంగా కలుషితం అవుతుంది**

✦ చెత్తను విచక్షణారహితంగా ఎక్కడ పడితే అక్కడ వేయడం.

✦ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం.

✦ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను కాలువలు, నదుల్లోకి వదలడం.

✦ నీటి ప్రవాహాల్లో దుస్తులను, పశువులను శుభ్రపరచడం.

✦ వ్యవసాయ భూముల్లో కృత్రిమ ఎరువులు, రసాయినిక మందులు ఉపయోగించడం.

✦ ఆమ్ల వర్షాలు, ఓడల నుంచి లీకేజీ అయిన ఆయిల్స్ సముద్రాల్లో కలవడం వల్ల నీరు కలుషితం అవుతుంది.

**10. కొందరు తల్లిదండ్రులు అబ్బాయిని కార్పొరేట్ స్కూల్‌లో చదివిస్తే, అమ్మాయిని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తుంటారు. ఇద్దరూ తమ పిల్లలే అయినప్పటికీ వారు ఇలా ఎందుకు చేస్తున్నారు.**

జ: ✦ లింగ వివక్షత, ఇతర కారణాల వల్ల తల్లిదండ్రులు ఇలా చేస్తున్నారు.

✦ దేశంలో అనేక ప్రాంతాల్లో అబ్బాయిల చదువుతో పోలిస్తే అమ్మాయిల చదువుకు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.

✦ అబ్బాయిని చదివిస్తే వారి దగ్గరే ఉంటాడని, వృద్ధాప్యంలో తమను చూస్తాడని; అమ్మాయికి పెళ్లి చేస్తే అత్తారింటికి వెళ్లి పోతుందనే భావంతో అమ్మాయిల చదువుపై శ్రద్ధ చూపడం లేదు.

✦ ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాలకు పంపడానికి ఇష్టపడక పోవడం వల్ల కూడా ఆడపిల్లల చదువుపై శ్రద్ధ చూపడం లేదు.

✦ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు, యాసిడ్‌దాడులు, వేధింపులు లాంటి కారణాల వల్ల కూడా ఆడపిల్లలను చదివించడానికి ఇష్టపడటం లేదు.

**11. జనాభా పెరుగుదల, జనాభా మార్పు మధ్య తేడాలను పేర్కొనండి.**

జ: జనాభా నిరంతరం మారుతూ ఉంటుంది. సంఖ్య, విస్తరణాంశాలు లాంటివి నిరంతరం మారుతూ ఉంటాయి. జననాలు, మరణాలు, వలసలు అనే మూడు ప్రక్రియల ప్రభావం వల్ల జనాభా అంశాలు మారుతూ ఉంటాయి.

**జనాభా మార్పు:**

✦ ఒక దేశంలో లేదా ప్రాంతంలో నిర్దిష్ట కాలంలో పది సంవత్సరాల్లో ప్రజల సంఖ్యలో మార్పును 'జనాభాలో మార్పు' అంటారు.

✦ ఈ మార్పును అంకెల్లో, శాతాల్లో వ్యక్త పరచవచ్చు.

**జనాభా పెరుగుదల:**

✦ ప్రతి దశాబ్దానికి చేరిన అదనపు మనుషుల సంఖ్య జనాభా పెరుగుదలను సూచిస్తుంది.

**ఉదా:** 2001 జనాభా నుంచి 1991 జనాభాను తీసేస్తే జనాభాలో వచ్చిన మార్పు తెలుస్తుంది. తీసివేయగా వచ్చిన సంఖ్య ధనాత్మకమైతే జనాభా పెరిగింది అంటారు. రుణాత్మకమైతే తగ్గింది అంటారు.

**12. కింది గ్రాఫ్‌ను గమనించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి**



**i)** ఏ సంవత్సరం నుంచి జనాభా నిరంతరంగా పెరుగుతోంది?

జ: 1921 సంవత్సరం నుంచి జనాభా నిరంతరం పెరుగుతోంది.

**ii)** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనాభా వేగంగా పెరగడానికి కారణాలు ఏమై ఉండవచ్చు?

జ: కారణాలు:

- ✦ మరణాల శాతం గణనీయంగా తగ్గడం.
- ✦ మెరుగైన పారిశుద్ధ్యం, శుభ్రమైన నీరు, పోషకాహారం అందడం.
- ✦ వైద్య రంగం పురోగమించడం.
- ✦ కరవు ప్రభావం తగ్గడం.

**13.** కింది 'పై' చార్టును చూసి, విశ్లేషిస్తూ రాయండి.




జ:
- ✦ పై గ్రాఫ్ 1972 - 73, 2011 - 12 సంవత్సరాల్లోని మూడు రంగాల స్థూల జాతీయోత్పత్తి (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్) వాటాను తెలియజేస్తుంది.
- ✦ 1972 - 73లో వ్యవసాయ రంగం వాటా మొదటి స్థానంలో ఉండగా, 2011 - 12లో చివరి స్థానంలో ఉంది.
- ✦ పారిశ్రామిక రంగం వాటా పెద్ద తేడా లేనప్పటికీ సేవా రంగం వాటా అనూహ్యంగా పెరిగింది. దీన్ని బట్టి చూస్తే సేవారంగానికి ప్రాధాన్యం పెరుగుతూ ఉందని తెలుస్తుంది.
- ✦ భారతదేశంలో సేవా రంగంలో అనేక రకాల వ్యక్తులు ఉపాధి పొందుతున్నారు.

## సెక్షన్ – III

**14.** భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి తోడ్పడినంతగా, పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు. దీనికి కారణాలు తెలపండి.

జ:
- ✦ హిమాలయ నదులైన గంగా, సింధు, బ్రహ్మపుత్ర వాటి ఉపనదుల వల్ల విశాల ఉత్తరమైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారం కలిగి, దిగుబడిని ఎక్కువగా ఇస్తాయి.
- ✦ పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ✦ ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవనదులు. వర్షాలు, మంచు కరగడం వల్ల ఇవి నిరంతరం నీటిని కలిగి ఉంటాయి.

- ✦ దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవనదులు కావు. ఇవి వర్షాలపై ఆధారపడి ఉంటాయి. ఇక్కడ ప్రవహించే నదుల్లో కొన్ని పూర్తిగా ఎండిపోయే పరిస్థితి కూడా ఉంది. దక్కన్ పీఠభూమి ప్రాంతంలో రెండో పంటకు సాగునీటి కోసం చెరువులు, బోరుబావులపై ఆధారపడాల్సి ఉంటుంది.
- ✦ మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు.

**(లేదా)**

ప్ర. **కేరళలోని పెరుమట్టి గ్రామానికి సంబంధించిన భూగర్భ జలాలపై కోర్టులో రెండు పరస్పర విరుద్ధ తీర్పులు వెలువడ్డాయి. ఇలా ఎందుకు జరిగింది?**

జ: గత కొద్ది దశాబ్దాలుగా భూగర్భ జలాలు ప్రత్యేకించి గృహ అవసరాలకు, వ్యవసాయానికి ముఖ్యమైన వనరుగా మారాయి. ప్రస్తుతం భూగర్భ జలాలే ప్రజలకు ప్రధానమైన నీటి వనరు. నీటి వినియోగం గణనీయంగా పెరగడంతో మొత్తం అందుబాటులో ఉన్న నీరు, అది ఎవరికి అందుతుంది అనే వాటిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.

*రెండుపరస్పర తీర్పులు రావడానికి కారణాలు:*

- ✦ అనేక రాష్ట్రాల్లో భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు కాలం చెల్లినవి.
- ✦ ప్రస్తుత చట్టాలు ఇప్పటి పరిస్థితులకు అనువైనవికావు.
- ✦ భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో ఈ చట్టాలను రూపొందించారు.
- ✦ ప్రస్తుతం బోరు బావుల ద్వారా వివిధ లోతుల నుంచి పెద్ద మొత్తంలో నీటిని తోడే పరిస్థితి ఉంది.
- ✦ భూమి హక్కుకీ, భూగర్భ జలాలపై హక్కుకీ సంబంధం కలపడం అనేది ఈ చట్టాల్లో ఉన్న లోపం.
- ✦ భూగర్భ జలాలపై భూమి ఉన్నవారికే హక్కు ఉంటుంది. భూగర్భ జలాల నుంచి ఎంత నీటిని తోడుకుంటారన్న దానిపై ఎలాంటి పరిమితి విధించలేదు.

అందువల్ల కేరళలో ఇద్దరు జడ్జీలు ఇచ్చిన తీర్పులు భూగర్భ జలాలకు సంబంధించి పరస్పర విరుద్ధ భావాలను వ్యక్తపరిచాయి.

**15. 'గత 50 ఏళ్లలో అభివృద్ధి చెందిన దేశాల్లో పారిశ్రామిక రంగం నుంచి సేవల రంగానికి ప్రాధాన్యం మారుతోంది. మొత్తం ఉత్పత్తిలో సేవారంగం ప్రముఖ స్థానంలో ఉంది'. దీనిపై మీ అభిప్రాయాలు రాయండి.**

జ: పూర్వం వ్యవసాయ రంగానికి ఎంతో ప్రాముఖ్యం ఉండేది. పారిశ్రామిక విప్లవం వచ్చిన తర్వాత కొత్త ఉత్పత్తి విధానాలు రావడంతో కర్మాగారాలు ఏర్పడి విస్తరించసాగాయి. ఇంతకుముందు వ్యవసాయ క్షేత్రంలో పనిచేసే వాళ్లు పెద్దసంఖ్యలో కర్మాగారాల్లో చేరారు. గత 50 ఏళ్లలో అభివృద్ధి పారిశ్రామిక రంగం నుంచి సేవల రంగానికి మారుతూ వచ్చింది. ఈ విధంగా కాలక్రమేణా పరిస్థితులు మారాయి.

- ✦ పనిచేసే వారిలో కూడా ఎక్కువ మంది సేవల రంగంలో ఉపాధి పొందుతున్నారు.
- ✦ ఉత్పాదక కార్యకలాపాల్లో అధిక భాగం వస్తువుల ఉత్పత్తి కాకుండా సేవలు అందించడంలో ఉంది.
- ✦ అభివృద్ధి చెందిన దేశాలన్నింటిలో ఇదే తీరు కనిపిస్తుంది.
- ✦ భారతదేశంలో కూడా ఇలాగే జరుగుతుంది.
- ✦ మన దేశంలో సేవారంగంలో అనేక రకాల వ్యక్తులు ఉపాధి పొందుతున్నారు.
- ✦ సేవారంగం అభివృద్ధి చెందినా ఆ రంగంలోని అన్ని కార్యకలాపాలు సమానంగా పెరగడం లేదు.
- ✦ ఒక వైపు బాగా చదువుకున్న, నైపుణ్యాలున్న వ్యక్తులకు ఉపాధి ఇచ్చే కొద్దిపాటి సేవలున్నాయి.
- ✦ మరోవైపు చిన్న చిన్న దుకాణాలు నడిపేవారు, మరమ్మతులు చేసేవారు, రవాణాసేవలు అందించేవారు పెద్దసంఖ్యలో ఉన్నారు.
- ✦ వీరి జీవనం అతికష్టం మీద సాగుతున్నా మరో దారిలేక ఈ రంగంలోనే కొనసాగుతున్నారు.

**(లేదా)**

ప్ర. **'కుటుంబంలో కేవలం మగవారే వలసకు వెళ్లినప్పుడు కుటుంబ బాధ్యతలు; వృద్ధుల, పిల్లల సంరక్షణా భారమంతా ఆడవారి మీదే పడుతుంది'. వ్యాఖ్యానించండి.**

జ: కేవలం మగవారే వలసకు వెళ్లాల్సి వచ్చినప్పుడు కుటుంబ బాధ్యత అంతా ఆడవారి మీదే పడటం వల్ల వారు చాలా ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది.

✦ వృద్ధులు, పిల్లలు కుటుంబానికి సాయపడే పరిస్థితి ఉండదు.

✦ తరచూ వారు రోగాల బారిన పడవచ్చు. వారిని ఆసుపత్రికి తీసుకువెళ్లే బాధ్యత స్త్రీల మీదే ఉంటుంది.

✦ మారుతున్న కాలాన్ని బట్టి పిల్లల్లో చాలా మార్పులు వచ్చాయి. వారిని క్రమశిక్షణలో పెట్టడం చాలా కష్టమవుతుంది.

✦ పాఠశాలలో చేర్పించడానికి, వారికి కావాల్సిన పత్రాలను సమర్పించడానికి స్త్రీలు ఇబ్బంది పడుతుంటారు. నిరక్షరాస్యులైతే వారి పరిస్థితి వర్ణనాతీతం.

✦ అటు వంటపని, ఇటు ఇంటిపనులతో సతమతమయ్యే స్త్రీలు ఇతర బాధ్యతలతో ఉక్కిరి బిక్కిరి అవుతారు.

వలస వెళ్లిన మగవారి మీద కూడా వలస ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. భిన్నమైన వాతావరణంలో ఉండాల్సి రావడం, దానివల్ల కలిగే ఒత్తిడి, ఆహార మార్పు, సామాజిక వాతావరణం వల్ల వలస వెళ్లిన వారు తీవ్రంగా ప్రభావితులవుతారు.

**16.** **అధిక ఉష్ణోగ్రతలు తగ్గించడానికి, ప్రజల్లో చైతన్యం కలిగే విధంగా నినాదాలు రాయండి.**

జ: ✦ 'శిలాజ ఇంధనాల వాడకం తగ్గిద్దాం
అధిక వేడిని నియంత్రిద్దాం'

✦ 'అధిక ఉష్ణోగ్రతలనే ముప్పు
ప్రపంచ ప్రజలందరికీ కావాలి కనువిప్పు'

✦ 'మానవుడు చేసిన తప్పిదాలు చాలు
వేడి నుంచి భూమిని రక్షించుటయే మేలు'

✦ 'చేయి చేయి కలుపుదాం
భూమి భగభగలు ఆపుదాం'

✦ 'మండే భూమి
మానవ వినాశనానికి నాంది'

✦ 'చెట్లను రక్షిద్దాం
పర్యావరణాన్ని కాపాడదాం'

✦ 'అధిక వేడిమిపై చేయాలి యుద్ధాలు
మానవాళికి చేకూరాలి ప్రయోజనాలు'

**(లేదా)**

ప్ర. **హిమాచల్ ప్రదేశ్‌లో విద్యాభివృద్ధి కోసం చేసిన అన్ని వర్గాల ప్రజల కృషిని ప్రశంసించండి.**

జ: ✦ హిమాచల్ ప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం, తల్లిదండ్రులు, విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు విద్యపై ఎంతో ఆసక్తి చూపారు.

✦ హిమాచల్ ప్రదేశ్‌లో పాఠశాల విద్యను విప్లవంగా పరిగణించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశంలోని అనేక ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఇక్కడ కూడా విద్యాస్థాయి చాలా తక్కువగానే ఉండేది. అనేక నూతన కార్యక్రమాలు చేపట్టడం వల్ల మార్పు వచ్చింది.

✦ పాఠశాలలో చాలా వరకు విద్య ఉచితంగా ఉండేలా లేదా తల్లిదండ్రులకు నామమాత్రపు ఖర్చు అయ్యేలా ప్రభుత్వం చూసింది. దీంతో తల్లిదండ్రులు కూడా సహకరించారు.

✦ పాఠశాలలో ఉపాధ్యాయులు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు లాంటి కనీస అవసరాలు ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఈ సదుపాయాలను మరింత మెరుగుపరిచారు.

✦ విద్యార్థులకు విద్య భారం కాకుండా చూశారు.

✦ ఉపాధ్యాయులు విద్యార్థులను ఎంతో ప్రేమగా చూసేవారు.

✦ విద్యార్థులకు చదువుపట్ల ఆసక్తి కలిగేలా కార్యక్రమాలు చేపట్టారు.

✦ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం వల్ల పిల్లలు కూడా పాఠశాలకు ఉత్సాహంగా వెళుతున్నారు.

**17.** కిందివాటిని భారతదేశ పటంలో గుర్తించండి.

**a)** **1)** తెలంగాణ రాష్ట్రం

**2)** లెహ్

**3)** సింధునది

4) హివారేబజార్

జ:




www.eenadupratibha.net

www.eenadupratibha.net

(లేదా)

b) 1) తూర్పు కనుమలు

2) కుడంకుళం

3) హిమాచల్ ప్రదేశ్ రాజధాని

4) కోల్‌కతా

జ:




## పార్టు – B

జవాబులు

1-A; 2-C; 3-D; 4-B; 5-C; 6-A; 7-B; 8-D; 9-D; 10-A.

*రచయిత:* **బొమ్మిడి నారాయణ రావు**

www.eenadupratibha.net